# ప్రజల జీవన ప్రమాణాలు, సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

## అద్దె భవనాలకు తాళాలు

## సొంత భవనం లేని ఎంపీడీవో కార్యాలయం

**పెద్ద వంగరప్రజా ప్రతినిధులకు కుర్చీ వేయలేని పరిస్థితి**



**పెద్దవంగర, తొలి సమయం, జనవరి 13 :**
మండల కేంద్రంలోని అద్దె భవనంలో అద్దె చెల్లించలేదని ఇంటి ఓనరు ఎంపీడీవో ఆఫీసుకు తాళం వేశారు. ఇప్పటికీ రెండు లక్షల పదివేల అద్దె బకాయి చెల్లించాలి అగ్రిమెంట్ ప్రకారం ఇంతవరకు కూడా అద్దె చెల్లించినందుకు గాను ఎనిమిది నెలల అద్దె బకాయి ఉండగా 56 వేల చెక్కును సిద్ధం చేసి మరిపెడ ఎస్టిఓకు ఇవ్వగా గవర్నమెంట్ అప్పుల కోసం ఆన్లైన్లో చూపిస్తున్నది ఆ డబ్బు యజమానికి అందలేదు దీంతో మొత్తం గాను రెండు లక్షల పదివేలు అర్ధబకాయి 1,80,000 కరెంటు బిల్లు బకాయి ఉండడంతో యజమాని రాంబాబు నారాయణ కార్యాలయానికి తాళం వేశారు కొన్ని గంటలపాటు అధికారుల సిబ్బంది ఆరు బయట వేచి ఉన్నారు. విషయం తెలుసుకున్న ఎంపీడీవో వేణుమాధవ్ కార్యాలయం చేరుకొని పెండింగ్ కిరాయి చెల్లిస్తానని భరోసా ఇవ్వడంతో రాంపాక నారాయణ కార్యాలయ తలాన్ని తీశారు

## ఆదివాసి 9తెగల సంస్కృతి పునరుద్ధరణే లక్ష్యం




**సుడిగాలి పర్యటనలో భాగంగా మధ్య ప్రదేశ్ లజరిగే 3 రోజుల సమ్మేళనానికి బయలుదేరిన చుంచు రామకృష్ణ బృందం..**

**తొలి సమయం, ప్రధాన ప్రతినిధి మహబూబాబాద్ జనవరి 13:**
ఈ దేశ మూలవాసులైన ఆదివాసి తెగల అస్తిత్వాన్ని కాపాడుకోవడానికి సాంస్కృతిక పునరుద్దరణ ద్వారా ఆదివాసి తెగల ఐక్యత కొరకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలో నిర్వహిస్తున్న మూడు రోజుల సమ్మేళనానికి తెలంగాణ 9 తెగల ఆదివాసీల కార్యాచరణ (జేఏసీ) చైర్మన్ గా, చిరుమల్ల పుట్టుగద్దెల వద్ద సమ్మక్క తల్లి ఆశీస్సులు తీసుకొని పయనం కట్టారు..

## బీసీలకు ఇచ్చిన మాటను విస్మరిస్తే బిసి వ్యతిరేకులను రాజకీయంగా బొంద పెడతాం

**బీసీ రిజర్వేషన్లు పెంచకుండా ఎన్నికలు నిర్వహిస్తే రాష్ట్రాన్ని అగ్నిగుండంగా మారుస్తాం**

**కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేసిన తర్వాతనే ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించాలి**

**బీసీల ఆత్మీయ సమ్మేళనంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడి**



**తొలిసమయం, కొత్తగూడెం, జనవరి 13 :**
కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచిన తర్వాతనే ఎంపీటీసీ జెడ్పీటీసీ మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని బీసీలకు ఇచ్చిన హామీని రాష్ట్ర ప్రభుత్వం విస్మరిస్తే రాష్ట్రం అగ్నిగుండంగా మారుతుందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు కొత్తగూడెం పట్టణ కేంద్రంలో అంకిరెడ్డి గార్డెన్స్ బీసీల ఆత్మీయ సమ్మేళనం జిల్లా అధ్యక్షులు అకినీడు ప్రసాద్ అధ్యక్షతన జరిగేది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ హాజరై ప్రసంగించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లు పెంచకుండా ఎన్నికలు పెట్టిన బీసీ సమాజం అడ్డుకొని తీరుతుందని చట్టబద్ధంగా రాజ్యాంగబద్ధంగా బీసీల రిజర్వేషన్లు పెంచడం కోసం ఈనెల 28వ తేదీ నుండి ఢిల్లీలో జరిగే పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి పార్లమెంట్లో చట్టం చేసిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని ఆమోదించకుండా కేంద్ర ప్రభుత్వం అడుగడుగున అడ్డుకుంటుందని 50% రిజర్వేషన్ల పరిమితి పేరుతో బీసీలను రాజకీయంగా అణచివేస్తుందని ఆయన ఆరోపించారు గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా బీసీలకు 17 శాతం రిజర్వేషన్లు కల్పించి అన్యాయం చేసిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలను మళ్లీ మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నాయని దీని ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని లేదని ఆయన హెచ్చరించారు సంక్రాంతి తర్వాత బీసీ ఉద్యమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఉధృతం చేసి బీసీ రిజర్వేషన్లు 42 శాతం సాధించేవరకు పోరాటాన్ని ఆపే ప్రసక్తి లేదని జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారరు డిసిసి అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కులగలను చేసి బిసి జనాభాను అధికారికంగా వెల్లడించిందని బీసీ రిజర్వేషన్ల అమలు కోసం రాష్ట్ర అసెంబ్లీలో చట్టం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించిన కేంద్ర ప్రభుత్వం బీసీలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తుందని ఆమె ఆరోపించారు బీసీ రిజర్వేషన్ల విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని ఆమె హామీ ఇచ్చారు ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ పరిషత్ చైర్మన్ పి వీరబాబు, బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ మడత వెంకట్ గౌడ్, జాతీయ సలహాదారు మిట్టపల్లి సాంబయ్య, జనరల్ సెక్రెటరీ సమ్మయ్య, రాష్ట్ర కార్యదర్శి సోమేశ్వర్ గౌడ్, కార్యనిర్వాక అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు మీనాక్షి, జిల్లా ఉపాధ్యక్షులు మాద శ్రీరాములు, బీసీ ఐక్యవేదిక నాయకులు రంగారావు,బిక్షపతి, వేముల నరేష్, వేణు మహేష్ గౌడ్, పల్లపు లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు

**మంత్రి పొంగులేటి గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత కల్పిస్తుంది**

**మహబూబాబాద్ పట్టణ అభివృద్ధికి 59.62, కోట్లు మంజూరు చేసి 24. కోట్ల13 లక్షల తోపలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**





**తొలి సమయం, మహబూబాబాద్, జనవరి 13:**
ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం సమన్వయంతో అమలు చేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.మంగళవారం, మహబూబాబాద్ పట్టణ పరిధిలో గల పలు అభివృద్ధి పనులకు గాను శంకుస్థాపనలు, శిలాఫలకాల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్, ఇన్చార్జి కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో లతో కలిసి మంత్రి వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అలాగే శిలాఫలకాలను ప్రారంభించారు.ఇందులో భాగంగా మహబూబాబాద్ పట్టణంలో గల ఇల్లందు రోడ్ లోని 17వ వార్డులో రూ. 55 లక్షల విలువ కలిగిన సీసీ రోడ్లు, మురుగు కాలువలు, పైపు లైన్ నిర్మాణం, అదే విధంగా బేతోలు పరిధిలోని 6వ వార్డులో రూ. 50 లక్షల వ్యయంతో అంతర్గత సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం, అలాగే రూ. 7 కోట్లతో బంధం చెరువు సుందరీకరణ పనులు, రూ. 64 లక్షల వ్యయంతో 19వ వార్డులోని పలు అభివృద్ధి పనుల కోసం, అంతే కాకుండా రూ. 40 లక్షల వ్యయంతో 33వ వార్డు, తహసిల్దార్ కార్యాలయం వద్ద అంతర్గత సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం, రూ. మూడు కోట్లతో 23వ వార్డులో అంతర్గత రోడ్లు, రూ. 59 లక్షల వ్యయంతో జంక్షన్ పరిధిలో సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం, రూ. 12 కోట్ల వ్యయంతో 11వ వార్డులోని నందన గార్డెన్ రోడ్డు నందు హస్తినాపురం కాలనీ అభివృద్ధి, వరద ముంపు నివారణకు మురుగు కాలువల నిర్మాణ పనులు, రూ. 50 లక్షల వ్యయంతో ఇల్లందు రోడ్డులో గల 6, 17వ వార్డు జ్యోతిరావు పూలే జంక్షన్ ప్రాంతం అభివృద్ధి పనులు, సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం, రూ. కోటి రూపాయల వ్యయంతో 32, 18వ వార్డులలో బొడ్రాయి సెంటర్ ప్రాంతం అభివృద్ధి పనులకు, రూ. కోటి వ్యయంతో 13, 14వ వార్డుల్లో మోర్ సూపర్ మార్కెట్ వద్ద బస్టాండ్ రోడ్డు అభివృద్ధి పనులకు గాను శంకుస్థాపనలు చేసి, శిలాఫలకాలు వేసి, పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ప్రతి పేదవాడికి అండగా నిలుస్తూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నిబద్ధతతో అమలు చేస్తోందన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను సమాన ప్రాధాన్యతతో అమలు చేస్తూ ప్రజలకు ప్రత్యక్ష లబ్ధి చేకూరుస్తున్నట్లు తెలిపారు.దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ అని అన్నారు,ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక వాడకు సహకరించండి నిర్మాణాల కోసం వడ్డీ లేని రుణాలు ఇవ్వాలి

**మంత్రి పొంగులేటికి వినతి పత్రం ఇచ్చిన డిజిల్ మెకానిక్ వెల్ఫేర్ సొసైటీ**



**తొలి సమయం, మహబూబాబాద్, జనవరి 13:**
పారిశ్రామిక వాడ ( ఆటోనగర్) కోసం కోసం స్థలం కేటాయించుతూ నిర్మాణాల కోసం వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని, పట్టణ డిజిల్ మెకానిక్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మంత్రి రెవెన్యూ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం ఇచ్చారు ఈ సందర్భంగా వెల్ఫేర్ సొసైటీ ఇచ్చిన వినతిపత్రం ప్రకారంగా... జిల్లా కేంద్రం అభివృద్ధి చెందింది. జనాభా తక్కువ ఉన్న కాలంలో. రూములు, తక్కువ రేటుకు కిరాయి ఇచ్చేవారు, జనాభా పెరిగిన దృష్ట్యా రిపేరింగ్ చేసుకునే స్థలాలు రూముల కిరాయి పెంచారు. గత 40 సంవత్సరాల నుండి వివిధ సెంటర్లలో డీజిల్ మరియు పెట్రోల్ తో నడిచేటువంటి ట్రాక్టర్లు లారీలు బస్సులు, కార్లు జీపులు మరియు ఇతర వాహనాలు ఎలక్ట్రిషన్ బ్యాటరీ వర్క్ పై ఆధారపడి జీవిస్తున్న మాకు కడు ఇబ్బందులు ఎదురవుతున్నారు. పేదవాళ్ల మైన మాకు యజమానులు రూములు కిరాయికి ఇవ్వడం లేదు, మాకు సొంత ఇండ్లు గాని స్థలాలు గానీ లేవు, రోడ్డుపైన వాహనాలు రిపేరు సంబంధిత పనులు చేయడం వలన పోలీసు వారు పొల్యూషన్ అవుతుందని అభ్యంతరాలు తెలుపుతున్నారు. మున్సిపాలిటీ వారు కూడా ఇబ్బంది పెడుతున్నారు గత ప్రభుత్వ హయాంలో ఆటోనగర్ కోసం పలు వినతి పత్రాలు ఇచ్చాము, కావున అన్ని జిల్లాలలో మాదిరిగా మానుకోటలో కూడా ఆటోనగర్ లేదా పారిశ్రామిక వాడ ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించుతూ... నిర్మాణాల కోసం వడ్డీలు లేని రుణాలు ఇప్పించి ఆదుకోవాలని వినతి పత్రం ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో డీజిల్ మెకానిక్ వెల్ఫేర్ సొసైటీ జిల్లా అధ్యక్షులు ఎడబోయిన శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎస్ డి రహీం, కోశాధికారి ఏకే రాము, గౌరవ అధ్యక్షులు,సయ్యద్ నిజాముద్దీన్ ఉపాధ్యక్షులు జావిద్ సంస్థ సలహాదారులు కృష్ణ వీరేందర్ వెంకటేశ్వర్లు నరేష్ ముస్తఫా, మధు నరసింహ యాకుబ్ పాషా వెంకటేష్ ఎస్కే కాజమొహిద్దిన్ రవి యాక్స నాయక్ తదితరులు పాల్గొన్నారు

## జిల్లాల జోలికి వస్తే జగన్ పట్టిన గతి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటిలకు పడుతుంది




**మున్సిపాలిటీ ఎన్నికల దృష్ట్యా హడావుడి శిలాపలకాలు..**



**తొలి సమయం, మహబూబాబాద్, జనవరి 13:**
జిల్లాల జోలికొస్తే మానుకోట జిల్లా కేంద్రంలో జగన్ కు పట్టిన గతి సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి పడుతుందని మాజీ మంత్రి శ్రీమతి సత్యవతి రాథోడ్ హెచ్చరించారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీ ఘనంగా జరిగింది ఈ సందర్భంగా మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి జిల్లాల గురించి అవగాహన లేదన్నారు, ఇష్టా రీతిగా మాట్లాడడం సరికాదన్నారు. పిచ్చోడి చేతిలో రాయిలాగా రేవంత్ రెడ్డి పాలన ఉన్నదని ఎద్దేవా చేశారు, మున్సిపాలిటీ ఎన్నికల దృష్ట్యా హడావుడిగా అభివృద్ధి కార్యక్రమాలతో కూడిన శిలాఫలకాలు ఏర్పాటు చేస్తున్నారని అన్నారు జిల్లాలో ప్రజలు కాంగ్రెస్ నాయకుల మాటలు వినే స్థితిలో లేరని రాతోడ్ సత్యవతి అన్నారు అనంతరం టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీ విజేతలకు బహుమతుల ప్రధానంచే చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎంపీ మాలోత్ కవిత మహబూబాబాద్ మాజీ శాసన, సభ్యులు భానోత్ శంకర్ నాయక్ మాజీ జడ్పీ చైర్మన్ కుమారి ఆంగోత్ బిల్లు మున్సిపాలిటీ మాజీ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి వైస్ చైర్మన్ ఎండి ఫరీద్ పిఏసిఎస్ మాజీ చైర్మన్ రంజిత్ టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గద్దె రవి ముత్యం వెంకన్న బోడ శ్రీను నాయక్ కత్తుల ఎలేందర్ బాలు, మరియు మహిళ నేతలు ఇతరులు పాల్గొన్నారు..

## ఉప సర్పంచ్ వడ్డేమ్ సతీష్ కుమార్ను సన్మానించిన ఆటో యూనియన్ నాయకులు కనకం సూరిబాబు



**తొలిసమయం, లక్ష్మీదేవిపల్లి/కొత్తగూడెం, జనవరి 13:**
ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో గెలిచి లక్ష్మీదేవిపల్లి సంజయ్ నగర్ గ్రామపంచాయతీ నుండి ఉప సర్పంచ్ గా నియమితులై బాధ్యతలు చేపట్టిన వడ్డేమ్ సతీష్ కుమార్ ను ఐఎన్టియుసి ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు కనకం సూరిబాబు పూలదండలు సత్కరించి, పట్టు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వడ్డం సతీష్ కుమార్ స్పందిస్తూ అందరికీ అందుబాటులో ఉంటూ ఆ ప్రాంత ప్రజలకు తనకు చేతనైన సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఐఎన్టియు నేత సూరిబాబు మాట్లాడుతూ పొంగులేటికి అత్యంత సన్నిహితుడిగా నిస్వార్ధ భావజాలంతో కొనసాగుతూ అన్ని వర్గాల ప్రజలకు సమానత్వాన్ని పంచే వడ్డేమ్ సతీష్ ను సంజయ్ నగర్ ప్రజలు వార్డ్ మెంబర్ గా గెలిపించి ఉపసర్పంచిగా అవకాశం కల్పించటం ఎంతో సంతోషకరమని ఆనందం వ్యక్తం చేశారు. రానున్న కాలంలో రాజకీయంగా మరెన్నో ఉన్నత పదవులు పొందాలని తాము ఆకాంక్షిస్తున్నామని తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో ప్రముఖ అంబేద్కర్ వాది వేల్పుల భాస్కర్, ఆటో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు చల్లంగి శ్రీనివాస్, ప్రముఖ ఆటో డీలర్ కలబోయిన మోహన్, చారి తదితరులు పాల్గొన్నారు.